


పారిజాతగిరిని సందర్శించిన విద్యుత్ శాఖ సిజిఎం

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

స్థానిక గోకుల పారిజాతగిరి వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని రాష్ట్ర విద్యుత్ శాఖ సిజిఎం ఎ.రవికుమార్, యుఆర్‌కె.రాజు (ఐఎం) గురువారం సందర్శించారు. ఆలయ అర్చకులు నల్లూరి రవికుమార్ ఆచార్యులు, అభివృద్ధి కమిటీ సభ్యులు రెడ్డి రంగప్రసాద్, నూతన వస్త్రాలు అందించి స్వాగతించారు. అలాగే ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి మానికల రాంబాబు పాల్గొన్నారు.




ఆలయంలో విద్యుత్ శాఖ సిజిఎం

బడ్జెట్‌పై సర్వత్రా ఆగ్రహం

జిల్లావ్యాప్తంగా నిరసనల వెల్లువ - పలుచోట్ల బడ్జెట్ ప్రతుల దహనం

ప్రజాశక్తి - దెందులూరు

వ్యవసాయ రంగానికి నిధులు తగ్గిస్తే రైతుల ఆదాయం ఎలా రెట్టింపు అవుతుందని ఏపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ ప్రశ్నించారు. గురువారం మండలంలోని పోతునూరు శివారు ఉంద్రాజవరం ఆంజనేయ స్వామిగుడి వద్ద రైతు సంఘం ఆధ్వర్యంలో రైతాంగానికి, రాష్ట్రానికి ద్రోహం చేసిన కేంద్ర బడ్జెట్ ప్రతులను దహనం చేసి రైతులు నిరసన వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు కేటాయించకపోవడంపై అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కె.శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రానికి తలమానికంగా ఉన్న పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రబడ్జెట్‌లో నిధులు కేటాయించకపోవడం దారుణమని విమర్శించారు. 2022-23 బడ్జెట్‌లో ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధికి రూ.12,950 కోట్లు ఉంటే రూ.10,787 కోట్లకు తగ్గించారని చెప్పారు. వ్యవసాయ రంగానికి నిధులు తగ్గించి వ్యవసాయ సంక్షోభం ఏ రకంగా నివారిస్తారని ప్రశ్నించారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం కింద రూ.6000 ఇస్తున్నారని ఇది ఏ మాత్రమూ చాలడం లేదన్నారు. వ్యవసాయ సాగు ఖర్చులు రెట్టింపు అయ్యాయని బడ్జెట్‌లో పిఎం కిసాన్ సమ్మాన్ పథకం నిధులు కూడా రెట్టింపు చేయాలని డిమాండ్ చేశారు. ఓ పక్క రైతుల ఆత్మహత్యల పరంపర కొనసాగుతుందని, మరోకపక్క స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం మద్దతు ధరలు ఇస్తామని ప్రకటించిన మోడీ ఈ బడ్జెట్లో ఆ ఊసే ఎత్తలేదన్నారు. ఎరువులపై సబ్సిడీ గతం కంటే 50 వేల కోట్లు తగ్గించారన్నారు. ఆహార సబ్సిడీలు బాగా తగ్గించారన్నారు. వ్యవసాయ నష్టాలతో రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయారని రైతుల రుణాలు మాఫీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు గండి రాజా, మండల కార్యదర్శి సున్నా వెంకటరావు, పలువురు రైతులు పాల్గొన్నారు.



ఏలూరులో..



దెందులూరు మండలంలో..

చేనేత రంగానికి మొండిచెయ్యి

ఏలూరు: కేంద్ర బడ్జెట్‌లో చేనేతరంగానికి మొండిచెయ్యి చూపిందని ఎపి చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పిచ్చుక ఆదిశేషు ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం ఉదయం స్థానిక ఆర్ఆర్.పేటలోని చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఆదిశేషు మాట్లాడుతూ దేశంలో వ్యవసాయరంగం తర్వాత అత్యధిక మందికి ఉపాధి కల్పించేది చేనేత రంగమని మూడు కోట్ల మంది చేనేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని, గత కొన్నేళ్ల నుంచి కేంద్ర ప్రభుత్వం చేనేత రంగాన్ని విస్మరిస్తూ బడ్జెట్ కేటాయింపుల్లో తీవ్ర అన్యాయం చేస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో కేవలం రూ.200 కోట్లు మాత్రమే కేటాయించడాన్ని చేనేతరంగాన్ని దేశంలోని చేనేత కార్మికులను అవమానించడమేనని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. బడ్జెట్‌లో రూ.200 కోట్లు మాత్రమే కేటాయించి మూడు కోట్ల చేనేత కార్మికుల కుటుంబాలకు ఏ విధంగా కేటాయించి ఖర్చు చేస్తారని ఆదిశేషు ప్రశ్నించారు. దయనీయ స్థితిలోఉన్న చేనేతరంగాన్ని ఆదుకోవాల్సింది పోయి చేనేతరంగంపై తయారు కావాల్సిన చీరలు, దోవతులు, లుంగీలు, టవల్స్, చేతి రుమాళ్లు తదితర వస్త్రాలు మిల్లులపై తయారవుతుంటే చేనేత రిజర్వేషన్ చట్టాన్ని పటిష్టంగా అమలుపరచకపోగా ప్రభుత్వం చోద్యం చూస్తుందని ఆదిశేషు ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రజావ్యతిరేక బడ్జెట్

కేంద్ర బడ్జెట్ దేశవ్యతిరేక బడ్జెట్ అని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ముజఫర్ అహ్మద్ అన్నారు. బుధవారం స్థానిక ఆర్‌టిసి బస్టాండ్ సెంటర్‌లో సిఐటియు ఆధ్వర్యాన బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ నిరసన వ్యక్తం చేశారు. అంబానీ, ఆదానీకి తప్ప అన్నివర్గాల ప్రజలకు వ్యతిరేకంగా బడ్జెట్ ఉందన్నారు. కార్మిక, కర్షక, ఉద్యోగ, వ్యాపారవర్గాలకులకు ద్రోహం చేసేలా ఉందని విమర్శించారు. సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్.లింగరాజు, డిఎన్‌విడి. ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీలు, పోలవరం, అమరావతి వంటి వాటికి నిధులు కేటాయించకపోవడం దారుణమన్నారు. ఐసిడిఎస్, ఉపాధి హామీ, విద్య, వైద్యం, ఆహారం వంటివాటికి నిధులు కోతపెట్టారన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను అమ్మి వాటితో మౌలిక సౌకర్యాలు కల్పిస్తామని చెప్పడం సిగ్గుచే టన్నారు. రాష్ట్రంలోని మూడు ప్రాంతీయ పార్టీలు ఈ బడ్జెట్‌కు వ్యతిరేంకంగా పోరాడాలని, లేకుంటే ఆంధ్రులకు బిజెపితో పాటు ఈ పార్టీలు కూడా ద్రోహం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి జి.గోపి, నగర నాయకులు రవీంద్ర, అమర్‌కుమార్, టి.థామస్, టి.సత్యనారాయణ, విజయలక్ష్మి పాల్గొన్నారు.

నిరాశాజనకం


చింతలపూడి: కేంద్ర బడ్జెట్ నిరాశాజనకమని కేవలం ఎన్నికల ప్రజాకర్షణ బడ్జెట్ మాత్రమేనని సిపిఎం మండల కన్వీనర్ రామిశెట్టి సత్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణప్రాంతాల అభివృద్ధికి కేటాయింపులు లేవన్నారు. ఉపాధి హామీకి నిధులు కేటాయించడం దారుణమన్నారు.

కలిదిండి : మండలంలోని భాస్కరరావు పేట సచివాలయం వద్ద వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. అనంతరం సచివాలయ సిబ్బందికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు శేషపు మహంకాళరావు, కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు ముంగం సురేష్, రైతు సంఘం నాయకులు వీరవల్లి భాస్కరరావు, కార్యకర్తలు వరిగంజి కిషోర్ పాల్గొన్నారు.

'దోసపాడు' రైతులకు న్యాయం చేయండి

144 సెక్షన్ ఎత్తివేయాలి : వ్యకాస రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ.రవి

ప్రజాశక్తి - ఏలూరు



మాట్లాడుతున్న ఎ.రవి

దెందులూరు మండలం దోసపాడు భూములపై 144 సెక్షన్ ఎత్తివేయాలని, 145 సెక్షన్ ప్రకారం పంట స్వాధీనం చేయాలని, భూములు అన్యాక్రాంతం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ.రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక అన్నే భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రవి మాట్లాడారు. ఆక్రమణదారులపై ఎస్‌సి, ఎస్‌టి అత్యాచార నిరోధక చట్ట ప్రకారం కేసు నమోదు చేయాలన్నారు. భూములను దళితులకు అప్పగించాలని డిమాండ్ చేశారు. కోనేరు రంగారావు భూ కమిటీ సిఫార్సులు, జిఒలు అమలు చేయాలన్నారు. అసైన్డ్ సీలింగ్ చట్టాల అమలు చేయాలని, 9/77 చట్ట ప్రకారం పేదల, దళితుల భూములు పేదలకు ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా ఈ నెల ఎనిమిదో తేదీన టి.నరసాపురంలో జరిగే జిల్లాసదస్సులో భూ స్వాధీన ఉద్యమానికి కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. దోసపాడు పేదలు, దళితులు తొమ్మిది నెలల నుండి అసైన్డ్, సీలింగ్, గయాళ భూములు పంచాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పోరాడుతున్నామని తెలిపారు. 25 ఏళ్ల నుండి స్థానికేతర భూస్వాములు దౌర్జన్యంగా, అన్యాయంగా బలవంతంగా పేదల భూములను లాక్కొని దర్జాగా అనుభవిస్తున్నప్పటికీ వారిపై ఎలాంటి చర్యలూ తీసుకోకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. పేదలు తమ భూముల కోసం జిల్లా, మండల రెవెన్యూ కార్యాలయాల చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగిన పేదల భూములపై ఎలాంటి సర్వే చేయకపోవడం సిగ్గుచేటన్నారు. 25 ఏళ్ల నుండి పేదల భూములను విజయవాడకు చెందిన దేవినేని బాజీ ప్రసాద్, ఆయన కుమారుడు చందు, బీహార్‌కు చెందిన కుమార్ పప్పు సింగ్ ఆక్రమించుకుంటే ఏ చట్టాలూ వర్తించవా అని ప్రశ్నించారు. అదే పేదల భూముల్లోకెళ్తే చట్టాలు ప్రభుత్వాలకు గుర్తొస్తున్నాయని విమర్శించారు. చట్ట వ్యతిరేకంగా విష పదార్థాలను, కుళ్లిన కోడిపంట, పేగులు, కోడిగుడ్ల పెంకులు ఇతర వ్యర్థాలను చేపలు, రొయ్యలు చెరువుల్లో వెయ్యకూడదని చెబుతూనే చట్ట వ్యతిరేకంగా ఇవన్నీ వేసి చేపలను పెంచి విష పదార్థాలు తయారు చేస్తున్న వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. జెసి అరుణ్‌బాబు గత మూడు నెలల క్రితం ఎర్ర జెండాలు పాతి ఈ భూమల్లోకి ఎవరూ వెళ్ళకూడదని ప్రకటన చేసినప్పటికీ ఆదేశాలను తుంగలోకి తొక్కి భూముల్లో చేపలు పెంచుతున్న దేవినేని భాజీప్రసాద్ బినామీలపై, కుమారుడు చందు ఇతర భూస్వాములపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పేదల భూముల సర్వే నంబర్లు ఆధారంగా 208, 213, 214, 216, 225, 226, 227, 231లో సుమారు 150 ఎకరాల భూమి 1973 ముందు ప్రభుత్వం అసైన్డ్ చేసి పేదలకు ఇచ్చిందని తెలిపారు. అలాంటి భూములను నేడు భూస్వాములు ఆక్రమించుకుని దర్జాగా అనుభవిస్తు న్నారని మండిపడ్డారు. ఈ భూముల కాకుండా దెందులూరు మండలంలో ఉన్న సుమారు 400 ఎకరాల సీలింగ్ భూములు నేటికీ భూస్వాముల ఆక్రమణలో ఉన్నాయని తెలిపారు. ఈ జిల్లాలో సుమారు 35 వేల ఎకరాల పేదల భూములు, 16 రకాల ప్రభుత్వ భూములు, అసైన్డ్ సీలింగ్ ఇతర భూ ములు పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. సంఘం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినట్లుగా అసైన్డ్ సీలింగ్ భూములను పేదలకు ఇవ్వాలని కోరారు. దోసపాడులో ప్రభుత్వ చట్టాలు, సెక్షన్ల పేరుతో పేదలను పోలీసులు, రెవెన్యూ శాఖ అధికారులు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. దోసపాడులోనే సుమారు 150 నుండి 350 ఎకరాల వరకూ సీలింగ్ భూములు అన్యాక్రాంతమయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యకాస జిల్లా నాయకులు పి.ఆనందరావు జాన్‌రాజు, డి.నాగేంద్ర కె.వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

144 సెక్షన్ ఎత్తివేయాలి : వ్యకాస

జంగారెడ్డిగూడెం: దెందులూరు మండలం దోసపాడు దళితులపై 144 సెక్షన్ ఎత్తివేసి భూస్వాములకు తొత్తులుగా వ్యవహరిస్తున్న రెవెన్యూ, పోలీస్ అధికారుల నిరంకుశ వైఖరిపై చర్యలు తీసుకోవాల ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.జీవరత్నం డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సంఘం మండల కార్యదర్శి అందుగుల ప్రభాకర్‌రావు అధ్యక్షత వహించారు. జీవరత్నం మాట్లాడుతూ దోసపాడులో దళిత పేదలకు గత 40 సంవత్సరాల క్రితం అప్పటి ప్రభుత్వం ల్యాండ్ సీలింగ్ భూములు 300 ఎకరాలు పేదలకు పట్టాలిచ్చారని, ఆ భూములను భూస్వాములు దౌర్జన్యంగా ఆక్రమించుకుని చేపలు, రొయ్యలు చెరువులు తవ్వి కోట్ల రూపాయలు దర్జాగా అనుభవిస్తుంటే భూములను స్వాధీనపరచుకుని పేదలకు న్యాయం చేయాల్సిన రెవెన్యూ అధికారులు భూస్వాములకు కొమ్ముకాయడం దుర్మార్గమని రెవెన్యూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జోడే సూర్యచంద్రరావు, యాగంటి సీత, సిహెచ్.లక్ష్మీనారాయణ, బత్తుల వెంకన్న, ఎర్రమాల కుమారి, గరికి రాంబాబు, పిల్లి చంటి, బొబ్బిలి, గంగరాజు పాల్గొన్నారు.

ధాన్యం సొమ్ము జమ

ప్రజాశక్తి - ఏలూరు

2022-23 సంవత్సరం ఖరిఫ్ పంటకు సంబంధించి ఏలూరు జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ గతేడాది నవంబర్ ఆరో తేదీ నుంచి ప్రారంభించి, ఇప్పటి వరకు జిల్లాలో 3.66 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని కొనుగోలు చేసి, రూ.628 కోట్లు ధాన్యం సొమ్ము రైతుల వ్యక్తిగత ఖాతాలకు జమ చేసినట్లు జెసి పి.అరుణ్‌బాబు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 284 ఆర్‌బికెల ద్వారా గతేడాది నవంబర్ ఆరో తేదీ నుంచి ఈ నెల ఐదో తేదీ వరకు 92 రోజులు రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోలు చేసేందుకు జిల్లా అధికారులు నిర్ణయించారని తెలిపారు.



రైతులతో మాట్లాడుతున్న వ్యవసాయ శాఖ జెడి రామకృష్ణ

పంట నమోదు తప్పనిసరి

వ్యవసాయ శాఖ జెడి

ప్రజాశక్తి - పెదవేగి(దెందులూరు)

పంటల నమోదు వల్ల రైతులకు బహుళ ప్రయోజనాలు ఉన్నాయని జిల్లా వ్యవసాయ శాఖ జెడి రామకృష్ణ అన్నారు. పెదవేగి మండలంలోని అమ్మపాలెం, అంకన్నగూడెం, పెడకడిమి గ్రామాల్లో రైతులు విరివిగా సాగు చేస్తున్న మొక్కజొన్న తదితర వ్యవసాయ పంటలను మండల వ్యవసాయాధికారి ఎం.ప్రియాంక, సచివాలయ వ్యవసాయ సిబ్బందితో కలిసి జెడిఎ రామకృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ పంటల్లో వచ్చే తెగుళ్లను రైతులు గుర్తించి స్థానిక వ్యవసాయ శాఖ అధికారుల దృష్టికి తెచ్చి తెగుళ్లకు గల కారణాలను తెలుసుకోవాలన్నారు. తెగుళ్లను అవసరమైన పురుగు మందులు వాడకంపై కూడా మండల వ్యవసాయాధికారి సూచనలు సలహాలు అందిస్తారని జెడిఎ రామకృష్ణ రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఇ-పంట నమోదు చేయించుకోవాలి

టి.నరసాపురం : రైతులు సాగు చేస్తున్న ప్రతి పంటను ఇ-పంటలో నమోదు చేయించుకోవాలని చింతలపూడి వ్యవసాయ సహాయ సంచాలకులు బి.నాగకుమార్ తెలిపారు. మండలంలోని తెడ్లం, రాజుపోతేపల్లి, కేతవరం, బందంచర్ల, టి.నరసాపురం, గుర్వాయిగూడెం, కృష్ణాపురం గ్రామాల్లో గురువారం క్షేత్ర స్థాయిలో పర్యటించి మొక్కజొన్న తదితర పంటలను పరిశీలించారు. ఈ-పంట నమోదును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.ముత్యాలరావు, వ్యవసాయ సహాయకులు, పలువురు రైతులు పాల్గొన్నారు.

ఉపాధి పనులపై పర్యవేక్షణ ఉండాలి

ప్రజాశక్తి - టి.నరసాపురం

ప్రభుత్వం అమలు చేస్తున్న మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పనులపై అధికారుల పర్యవేక్షణ కొరవడిందని డ్వామా పీడీ డి.రాంబాబు అన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి దారబోయిన లక్ష్మి అధ్యక్షతన ఉపాధి హామీ చట్టం సామాజిక తనిఖీ ప్రజావేదిక గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో సుమారు రూ.25 కోట్ల వ్యయంతో 1231 పనులు చేపట్టారని తెలిపారు. సామాజిక తనిఖీల్లో పలు అంశాలపై విచారణ చేయగా అధిక సంఖ్యలో వేసిన మొక్కలు చనిపోయాయన్నారు. వాటిని తిరిగి వేయించాలన్నారు. కూలీలు పనులకు హాజరు వేసే మస్తర్లలో దిద్దివేతలు ఎక్కువగా ఉన్నట్లు గుర్తించామని, బినామీ మస్తర్లు పడకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎపిడి పురుషోత్తం, ఎంపిడిఒ ఎన్‌టి.స్వామి, ఎపిఒ శ్రీనివాస్, పిఆర్ ఎఇ సంపత్ కుమారి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ గంగరాజు పాల్గొన్నారు.

4,5 తేదీల్లో హేలాపురి బాలోత్సవానికి ముమ్మర ఏర్పాట్లు

ప్రజాశక్తి - ఏలూరు

ఈనెల నాలుగు, ఐదు తేదీల్లో ఏలూరులో జరిగే హేలాపురి బాలోత్సవం మూడో పిల్లల సంబరాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశామని హేలాపురి బాలోత్సవ ఆహ్వాన సంఘం నాయకులు గుడిపాటి నరసింహారావు, అడుసుమిల్లి నిర్మల చెప్పారు. ఏలూరులోని పవర్‌పేటలో అన్నే భవనం వద్ద హేలాపురి బాలోత్సవం మూడవ పిల్లల సంబరాల నిర్వహణ ఏర్పాట్లను ఆహ్వాన సంఘం నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా గుడిపాటి నరసింహారావు, అడుసుమిల్లి నిర్మల మాట్లాడుతూ బాలోత్సవ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు చెప్పారు. అనేకమంది టీచర్లు, విద్యార్థులు స్వచ్ఛందంగా వాలంటీర్లు వచ్చి ఏర్పాట్లు పూర్తి చేయడంలో భాగస్వామ్యం కావడం అభినందనీయమన్నారు. 60 రకాల కల్చరల్, అకాడమిక్ పోటీల్లో 7400 మందికి పైగా విద్యార్థులు పాల్గొనడంతో అందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. పోటీల్లో పాల్గొనే విద్యార్థులు, ఉపాధ్యాయులు, అందరికీ ఉచితంగా భోజనం ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఏలూరు నగరంలో పెద్దఎత్తున జరుగుతున్న హేలాపురి బాలోత్సవం మూడో పిల్లల సంబరాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమరావతి బాలోత్సవం నాయకులు యువి.రామరాజు, హేలాపురి బాలోత్సవ ఆహ్వాన సంఘం నాయకులు పి.కస్తూరిబాయి, ఎ.సుందరి, ఎన్.గంగాభవాని, ఎ.మోహిని, ఎం.లక్ష్మి, ఎం.పర్వీన్, ఎఆర్‌డిజికె విద్యార్థులు పాల్గొన్నారు.



ఏర్పాట్లు చేస్తున్న నిర్వాహకులు

రవాణారంగ చట్టసవరణకు వ్యతిరేకంగా

ఏప్రిల్ 5న చలో ఢిల్లీని విజయవంతం చేయాలి

ప్రజాశక్తి - ఏలూరు

రవాణారంగ చట్ట సవరణకు వ్యతిరేకంగా ఏప్రిల్ ఐదో తేదీన చలో ఢిల్లీ మహాధర్నాలో డ్రైవర్ల అందరూ పాల్గొనాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ముజఫర్ అహ్మద్ పిలుపునిచ్చారు. ఏడాదికి రూ.రెండు లక్షల 79 వేల కోట్లు పన్నులరూపంలో గుంజుకుంటున్న కేంద్ర ప్రభుత్వం, రవాణారంగానికి బడ్జెట్ కేటాయింపుల్లో మొండిచేయి చూపిందన్నారు. ప్రతీసంవత్సరం వాహన బీమా కంపెనీలు 20 శాతం ప్రీమియంను పెంచుకునేందుకు కేంద్ర ప్రభుత్వం సవరించిన రవాణారంగ చట్టం వీలు కల్పించిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆటో అండ్ ట్రాన్స్‌పోర్ట్ యూనియన్ (సిఐటియు) ఏలూరు జిల్లా కమిటీ సమావేశంలో ముజఫర్ అహ్మద్, సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్.లింగరాజు మాట్లాడారు. రవాణా రంగంలో పనిచేస్తున్న కార్మికులందరికీ సమగ్ర సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాదాలు జరిగినప్పుడు డ్రైవర్లపై 302(ఎ) సెక్షన్ కింద అరెస్టు చేసేందుకు అవకాశం కల్పించిన జిఒ 21ని రద్దు చేయాలని కోరారు. ప్రమాదాలకు కారణాలుగా డ్రైవర్లను మాత్రమే బాధ్యులుగా చిత్రీకరించడం అత్యంత దారుణమని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రహదారులు అత్యంతదారుణమైన పరిస్థితుల్లో ఉన్నాయని, రోడ్ల మరమ్మతులకు పెట్రోల్, డీజిల్‌పై లీటరుకు రూపాయి చొప్పున పన్ను విధించి, కోట్లాది రూపాయలు వసూలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం రోడ్ల మరమ్మతులకు ఎలాంటి చర్యలూ తీసుకోలేదని ఆక్షేపించారు. రోడ్డు టాక్స్ 30 శాతం పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జిఒను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇది చాలదన్నట్లు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తానా అంటే తందానా అన్నట్లు రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించడం అత్యంత దారుణమన్నారు. రవాణా రంగ చట్ట సవరణ ద్వారా బడా కార్పొరేట్ కంపెనీలైన ఉబర్, ఓలా వంటి సంస్థల వాహనాలకు పట్టణాల్లో పార్కింగ్ సౌకర్యం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వం, తమ స్వయంశక్తితో జీవనం సాగిస్తున్న ఆటో డ్రైవర్లకు పార్కింగ్ స్థలాలు కేటాయించడం లేదని విమర్శించారు. ఉబర్, ఓలా వంటి కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం రవాణారంగ కార్మికుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. కేరళ తరహా ఆన్‌లైన్ యాప్‌ను రూపొందించి ఉబర్, ఓలా కంపెనీల దోపిడీకి అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వాహనాలపై విధిస్తున్న చలానాలను వెంటనే రద్దు చేయాలని లేని పక్షంలో రవాణారంగ కార్మికులందరినీ ఐక్యం చేసి పోరాటాలకు సిద్ధమవుతానని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆటో అండ్ ట్రాన్స్‌పోర్ట్ యూనియన్ (సిఐటియు) అధ్యక్ష, కార్యదర్శులు బుద్ధ నాగసూరిబాబు, జె.గోపి, కోశాధికారి డి.థామస్, నగర అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్.అమర్ కుమార్, జివి.రవీంద్రబాబు, కెవివి.సత్యనారాయణ, శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ముజఫర్ అహ్మద్

మున్సిపల్ కార్మికుల సమ్మె వాయిదా

మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భజంత్రీ శ్రీనివాసరావు

ప్రజాశక్తి - ఏలూరు టౌన్

ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈ నెల ఆరో తేదీన జరుపతలపెట్టిన సమ్మె వాయిదా వేస్తున్నట్లు యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భజంత్రీ శ్రీనివాసరావు తెలిపారు. ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవనంలో యూనియన్ నగర అధ్యక్షులు ఎలగాడ దుర్గారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా భజంత్రీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏలూరు నగరపాలక సంస్థ హెల్త్ విభాగం, కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ కార్మికులకు ఆరు నెలల హెల్త్ అలవెన్స్, ఒహెచ్‌ఒ, ఏలూరు కార్పొరేషన్‌లో విలీనమైన ఏడు పంచాయతీ కార్మికులకు ఎనిమిది నెలల హెల్త్ అలవెన్స్, ఒహెచ్‌ఒ, కార్మికులకు రావాల్సిన బకాయిలు రూ.4 కోట్లు కార్మికులకు నేరుగా ఖాతాల్లో వేశారని తెలిపారు. బకాయిలు చెల్లించిన కారణంగా సమ్మెను వాయిదా వేస్తున్నామని తెలిపారు. తమ బకాయిలు చెల్లించినందుకు నగర కార్పొరేషన్ ఇన్‌ఛార్జి కమిషనర్, జాయింట్ కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఇతర ఉన్నత అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో కార్యనిర్వాహక అధ్యక్షులు యలగాడ శివకుమార్, యూనియన్ సహాయ కార్యదర్శి ఇంటి అశోక్, కౌన్సిల్ సభ్యులు కదరబోయిన భాస్కరరావు, మాడుగుల జగదీష్, బంగారు కృష్ణ, సిహెచ్.మోసెస్, అంతరాజు లీలప్రసాద్, పంతం శోభన్‌బాబు, కిలారి వెంకన్న, సిలోమన్ రాజు, బంగారు మల్లేశ్వరరావు, కాకాని సుబ్బారావు, ధనియాల పద్మావతి, చెన్న బాలు, బంగారు గణేష్, బండి నరేష్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

6న పీడీ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన

ప్రజాశక్తి - చాట్రాయి

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు మండల కార్యదర్శి కొలికిపోగు భాస్కరరావు కోరారు. ఈ మేరకు ఈ నెల ఆరో తేదీన పీడీ కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. విసన్నపేట ప్రాజెక్టు డైరెక్టర్ సిడిపిఒకు గురువారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా భాస్కరరావు మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్‌వాడీ కార్యకర్తలకు గ్రావిటీ ఇవ్వాలని, ఫేస్ యాప్ రద్దు చేయాలని, అంగన్‌వాడీ కేంద్రాలకు మౌలిక వసతులు కల్పించాలని, రూ.26 వేలు గౌరవ వేతనం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో లలితకుమారి, జ్యోతి, నిర్మల పాల్గొన్నారు.

కరోనా వ్యాక్సిన్ స్పెషల్ డ్రైవ్

ఏలూరు : లింగపాలెం మండల ప్రజలు కరోనా వ్యాక్సిన్ బూస్టర్ డోస్ వేయించుకోవాలనుకుంటే మండలంలోని కె.గోకవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉన్నట్లు వైద్యాధికారి కృష్ణకిషోర్ తెలిపారు. కరోనా వ్యాక్సిన్ మొదటి, రెండు డోసులు వేయించుకుని, బూస్టర్ డోసు కావాలనుకున్న వారికి కోవీషీల్డ్ 250 డోసులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. 3, 4, 6 తేదీల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి బూస్టర్ డోస్ వేస్తున్నామని తెలిపారు. బూస్టర్ డోస్ సర్టిఫికెట్ వెంటనే ఇస్తున్నామని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఎక్సీల్లా ఎడ్యుకేషన్ గ్రూపు సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - ఏలూరు టౌన్

ఎక్సీల్లా ఎడ్యుకేషన్ గ్రూపు చేస్తున్న సేవలను దుబాయ్ రాజు షేక్ అల్మక్టూమ్ బృందం అభినందించి ప్రశంసాపత్రాన్ని అందించారు. గురువారం ఏలూరులో జరిగిన కార్యక్రమంలో ఎక్సీల్లా ఎడ్యుకేషన్ గ్రూపు ఛైర్మన్ అరసవిల్లి అరవింద్ మాట్లాడారు. దశాబ్దమున్నర కాలానికి పైగా వేలమంది విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు బాటలు వేస్తూ దేశంలోనే కాకుండా అంతర్జాతీయ వేదికపై సత్తా చాటుతోన్న అగ్రగామి అబ్రాడ్ కంపెనీ, ఏలూరుకు అరవింద్ స్థాపించిన ఎక్సీల్లా ఎడ్యుకేషన్ గ్రూప్ తన విజయ పరంపరను కొనసాగిస్తోందని తెలిపారు. ఇందులో భాగంగా అరేబియా అగ్రరాజ్యం దుబాయ్‌లో కుడా తన సేవలను విస్తరించే దిశగా శ్రీకారం చుట్టిందన్నారు. యూఎఇ దుబాయ్‌లో ఎక్సీల్లా ఎనిమిదో బ్రాంచ్‌ను ప్రారంభించి, విద్యార్థుల భవిత కోసం భారీ స్థాయిలో పెట్టుబడి పెట్టేందుకు కృషి చేస్తుందన్నారు. తన చొరవను అక్కడి దుబాయ్ రారాజు షేక్ అల్మక్టూమ్ ఫ్యామిలీ ఇన్వెస్ట్‌మెంట్స్ కార్యాలయం ప్రశంసించిందని చెప్పారు. తాను వేసిన ముందడుగు స్ఫూర్తిదాయకంటూ అల్మక్రూమ్ ఇన్వెస్ట్‌మెంట్స్ కార్యాలయం కొనియాడిందని వివరించారు. అవకాశాలకు స్వర్గధామమైన దుబాయ్‌లో ఎక్సీల్లా ఎడ్యుకేషన్ గ్రూప్ ఏర్పాటుతో మరిన్ని అద్భుతాలకు నాంది పలికినట్లయిందని అల్మక్రూమ్ ఫ్యామిలీ అభివర్ణించిందన్నారు. రానున్న ఐదేళ్లలో ప్రపంచంలోని నలుమూలల విద్యార్థుల దష్టిని దుబాయ్ వైపు మరల్చే విధంగా ఎక్సీల్లా ఎడ్యుకేషన్ గ్రూప్ కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. అగ్రరాజ్యం అమెరికాతోపాటు తెలుగు రాష్ట్రాల్లోని ఏలూరు, హైదరాబాద్, విజయవాడ, ,గుంటూరు, విశాఖపట్నం, పొరుగురాష్ట్రం కర్ణాటక రాజధాని బెంగళూరుల్లో ఇప్పటిదాకా వేలమంది విద్యార్థులకు దిక్సూచిగా నిలిచిందని తెలిపారు.



ప్రశంసపత్రం అందుకుంటున్న అరవింద్

నేడు సంకల్పదీక్ష జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి - చింతలపూడి

సిపిఎస్ రద్దు చేయాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్.రవికుమార్ ప్రధాన కార్యదర్శి పివి.నరసింహరావు డిమాండ్ చేశారు. ఈ నెల మూడో తేదీన గన్నవరం ధర్మస్థలి వద్ద నిర్వహించే సంకల్పదీక్ష పోస్టర్లు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. సంకల్పదీక్షను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అప్పారావు, రాష్ట్ర కౌన్సిలర్ పూరేటి శ్రీనివాసరావు, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

ఆగిరిపల్లి ఎంపిడిఒగా కె.వాణి

ప్రజాశక్తి - ఆగిరిపల్లి



ఆగిరిపల్లి ఎంపిడిఒగా కె.వాణి గురువారం బాధ్యతలు చేపట్టారు. బుట్టాయగూడెం ఎంపిడిఒగా పనిచేస్తున్న వాణి బదిలీపై ఆగిరిపల్లి వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆగిరిపల్లి మండల ప్రజలకు అందుబాటులో ఉండటంతో పాటు, సచివాలయ సిబ్బంది ద్వారా అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపడతానని తెలిపారు. అనంతరం అడవినెక్కలం సచివాలయాన్ని ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ కార్యాలయ ఎఒ అబ్దుల్‌సలాం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి - చింతలపూడి

చింతలపూడి పాత బస్టాండ్ దగ్గరలో నిరుపయోగంగా ఉన్న కావూరి బస్టాండ్‌ని వినియోగంలోకి తీసుకువచ్చి మరుగుదొడ్లు నిర్మించాలని చింతలపూడి నియోజకవర్గ ఎస్‌సి అధ్యక్షులు పల్లి శ్రీను, ఐ టిడిపి నియోజకవర్గ కన్వీనర్ అవినాష్, నాయకులు మారుమూడి థామస్ కోరారు. ఈ మేరకు చింతలపూడి నగర పంచాయతీ కమిషనర్ రాంబాబుకు గురువారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రెయిన్లలో పూడిక తీయించాలన్నారు. డ్రెయిన్లు లేని వీధుల్లో డ్రెయిన్లు నిర్మించాలని కోరారు. దీనికి కమిషనర్ రాంబాబు సానుకూలంగా స్పందించి సాధ్యమైనంత త్వరగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

మామిడితోటల పరిశీలన

ప్రజాశక్తి - ముసునూరు

మామిడి పంటలో పింద తయారయ్యే దశలో రాలి పోకుండా ఉండేందుకు తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ముసునూరు మండల ఉద్యానవన శాఖాధికారి ఆర్.హేమ అన్నారు. మండలంలోని చిల్లబోయినపల్లి, వేల్పుచర్ల, ముసునూరు గ్రామాల్లోని మామిడి తోటలను ఆయన గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు, సలహాలు చేశారు.



నూతనబోరు,మోటారు అమర్చిన సర్పంచి, ఎంపిటిసి

ముసునూరులో బోరు, పైపులైన్లు ఏర్పాటు

ప్రజాశక్తి - ముసునూరు

వేసవికాలం దృష్టిలో ఉంచుకుని ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా మండలంలోని ముసునూరు గ్రామంలో నూతన బోరు, పైపులైన్లు ఏర్పాటు చేసినట్లు సర్పంచి కె.విజయలక్ష్మి, ఎంపిటిసి తులిమెల్లి కృష్ణకుమారి తెలిపారు. పంచాయతీ నిధులు రూ.మూడు లక్షలతో పాటు, మండల పరిషత్ నిధులు రూ.మూడు లక్షలు ం ఆరు లక్షలతో నూతన బోరు, పైపులైను ఏర్పాటు, మోటారు బిగించారు.

ఘనంగా అచ్చమ్మ పేరంటాల జాతర

ప్రజాశక్తి - దెందులూరు

మండలంలోని గాలాయిగూడెం అచ్చమ్మ తల్లి పేరంటాలు 66వ వార్షిక జాతర ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. జిల్లాలో నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకున్నారు. గురువారం పలువురు రాజకీయ నాయకులు, అధికారులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. విజిలెన్స్ డిఎస్‌పి మోకా సుధాకర్, కనకదుర్గ దంపతులతో పాటు జనసేన రాష్ట్ర నాయకులు బొలిశెట్టి శ్రీనివాస్, ఏలూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి రెడ్డి అప్పలనాయుడు, ఘంటసాల వెంకటలక్ష్మి, కొఠారి ఆదిశేషు, భరత్ దర్శించుకున్నారు.

పాల డెయిరీల సందర్శన

ప్రజాశక్తి - చాట్రాయి

తిరువూరు క్లస్టర్ పరిధిలోని చాట్రాయి మండలంలోని యర్రవారిగూడెం, కె.కొత్తగూడెం పాల సంఘాలను కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని అంజనేయులు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాల రైతులతో, సంఘాల అధ్యక్షులతో, పాలకవర్గ సభ్యులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కృష్ణ మిల్క్ యూనియన్ పాలకవర్గ సభ్యులు బొట్టు రామచంద్రరావు, పాల సంఘం అధ్యక్షురాలు. బాల శేష కుమారి, తపాలా పోస్టుమాస్టర్ అజరయ్య పాల్గొన్నారు.

నేరాలు - ఘోరాలు

ప్రియుడి కోసం భర్తను హత్యచేసిన భార్య

ప్రజాశక్తి - ముసునూరు

ప్రియుడితో కలిసి భర్తను భార్య కడతేర్చింది. ఈ సంఘటనపై వివరాలను పోలీసులు వెల్లడించారు. ముసునూరు మం డలంలోని ఎల్లాపురం గ్రామంలోని జి.రాటాలు ఆలియాస్ (కాసులు) ఇసుక వ్యాపారం చేస్తూ కుటుంబ జీవనం సాగించేవాడు. ఇతనికి మొదటి భార్యతో విడాకులు అయిన రాణి అనే మహిళని రెండో వివాహం చేసుకున్నారు. వీరికి ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. ఈ క్రమంలో గత నెల 3వ తేదీన తన భర్త కనిపించడంలేదని పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. రాటాలు భార్య రాణిపై అనుమానం రావడంతో ఆమెపై నిఘా పెట్టారు. ఆమె ఫోన్ ట్యాంపరింగ్ ద్వారా నలుగురు వ్యక్తులను గత నెల 31వ తేదీ రాత్రి నలుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆ నలుగురిని, రాణిని నూజివీడు డిఎస్‌పి కె.ఆశోక్‌కుమార్‌గౌడ్, రూరల్ సిఐ అంకబాబు, ముసునూరు ఎస్ఐ ఎం.కుటుంబరావు విచారించారు. ఈ విచారణలో నిజాలు వెలుగులోకి వచ్చాయి. రాటాలును అతని భార్య రాణినే హత్య చేయించిదని విచారణలో తేలింది. పోలీసులు అదుపులోకి తీసుకున్న నలుగురిలో ఒకడైన ఎల్లాపురం గ్రామానికి చెందిన లోకేష్‌తో రాణి వివాహేతర సంబంధం పెట్టుకుంది. ఈ క్రమంలో రాణి, లోకేష్, అతని స్నేహితులు కలిసి రాటాలును హత్య చేశారని పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

మండలంలోని జల్లేరులో చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు. మండలంలోని తాడువాయి పంచాయతీ చిన్నవారిగూడేనికి చెందిన బండారు అనిల్(27) జంగారెడ్డిగూడెం వికాస్ కాలేజీలో లెక్చరర్‌గా పని చేస్తున్నాడు. గురువారరం విధుల అనంతరం తన కుమార్తెతో ద్విచక్రవాహనంపై స్వగ్రామానికి బయలుదేరాడు. ఈ క్రమంలో జల్లేరు వంతెనపై లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అనిల్ తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. అతని కుమార్తెకు స్వల్ప గాయాలయ్యాయి. జంగారెడ్డిగూడెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

భవిత సేవలు ప్రశంసనీయం : ఎంఎల్ఎ డిఎన్ఆర్

ప్రజాశక్తి - కైకలూరు



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంఎల్ఎ దూలం నాగేశ్వరరావు

బిడ్డల భవితను తీర్చిదిద్దడంలో తల్లుల పాత్ర గణనీయమైందని ఎంఎల్ఎ దూలం నాగేశ్వరరావు అన్నారు. స్థానిక భవిత కేంద్రంలో ఏలూరు జిల్లా సమగ్రశిక్ష వారి ఆధ్వర్యంలో వికలాంగ బాలబాలికలకు ఉచిత ఉపకరణాల పంపిణీ కోసం నియోజకవర్గ స్థాయిలో జరిగిన వైద్య నిర్ధారణ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగులను సాకడంలోనే ఎంతో ఓర్పును ప్రదర్శించే మాతృమూర్తి చిన్న అవయవ లోపంతో జన్మించిన బిడ్డను సాకడంలో మరింత ఓర్పును చూపుతుందన్నారు. ఈ సృష్టిలో అమ్మనే ఆది దైవంగా భావిస్తామన్నారు. బిడ్డల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా వారికి విద్యాబుద్ధులు నేర్పుతున్న భవిత కేంద్ర శిక్షకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఎ.వెంకటకృష్ణమోహన్, జెడ్‌పిటిసి సభ్యులు కురేళ్ల బేబి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ దండే పుష్పలత, మండల విద్యాశాఖ అధికారి దొడ్డా రామారావు, సర్పంచి నవరత్నకుమారి, వైస్ ఎంపిపి మహ్మద్ జహీర్, జిల్లా కో-ఆర్డినేటర్ బి.భాస్కరరాజు, ఉపాధ్యాయులు వెంకటలక్ష్మి, రామరాజు, అరుణకుమారి, కోటేశ్వరరావు, ఫిజియోథెరపిస్టు సునీత, కామరాజు, భవిత సిబ్బంది, బాలబాలికలు, తల్లులు పాల్గొన్నారు.

పాఠశాలకు వంట సామగ్రి అందజేత



వంట సామగ్రి అందిస్తున్న అంబేద్కర్ యువజన సంఘం

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడానికి డాంగే నగర్ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు అందిస్తున్న సహకారం అభినందనీయమని సామాజిక వేత్త కెఎల్ఎన్.ధనకుమార్ అన్నారు. జంగారెడ్డిగూడెం మార్కండేయపురం ఎంపిపి పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకానికి ఉపయోగించే వంట సామగ్రిని డాంగే నగర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గురువారం అందించారు. ఈ సందర్భంగా ధనకుమార్ మాట్లాడుతూ డాంగే నగర్ అంబేద్కర్ యువజన సంఘం గౌరవ అధ్యక్షులు నేలపోలు ప్రభాకరరావు తల్లిదండ్రులు పాపయ్య, సత్యవతి దంపతుల జ్ఞాపకార్థం రూ.6500 విలువైన వంట సామగ్రిని అందించారని తెలిపారు. ప్రభాకరరావు మాట్లాడుతూ సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ భావజాలం, రాజ్యాంగాన్ని వివరించే పుస్తకాలను త్వరలో పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జిఎన్.శాంతిశ్రీ సంఘ వ్యవస్థాపకులు అమృతల రంగా, అధ్యక్షులు కె.లక్ష్మణరావు, సభ్యులు పి.అప్పారావు, ఆకుల రాంబాబు, పాఠశాల తల్లిదండ్రుల కమిటీ ఛైర్మన్ ఎ.దుర్గామహాలక్ష్మి, మిడ్ డే మీల్స్ సిబ్బంది ఎ.లక్ష్మి పాల్గొన్నారు.

లబ్ధిదారులకు అదనపు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - భీమడోలు

జగనన్న కాలనీల్లో గృహ నిర్మాణ సంస్థ ద్వారా నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులకు అదనపు ఆర్థిక సహాయాన్ని రుణ రూపంలో అందించేందుకు వైఎస్ఆర్ క్రాంతి పథం కార్యాలయం సిద్ధంగా ఉందని భీమడోలు ఎంపిడిఒ రాఘవన్ తెలిపారు. స్థానిక వైఎస్ఆర్ క్రాంతి పథం కార్యాలయంలో గురువారం డ్వాక్రా సంఘాలకు చెందిన గ్రామస్థాయి సహాయకుల (విఒఎ) సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి క్రాంతి పథం కార్యాలయ ఎపిఎం పి.సురేష్‌కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ క్రాంతి పథం కార్యాలయ సిబ్బంది పంచాయతీ పన్నుల వసూళ్లలో గ్రామపంచాయతీ సిబ్బందికి సహకారం అందించాలని కోరారు.

జాతర ఏర్పాట్లపై సమీక్ష

ప్రజాశక్తి - కైకలూరు

అమ్మవారి జాతర మహోత్సవాలు ప్రతి ఏడాది కన్నా భిన్నంగా మరింత ఘనంగా జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఎంఎల్ఎ దూలం నాగేశ్వరరావు కోరారు. కొల్లేటికోట శ్రీ పెద్దింటి అమ్మవారి వార్షిక జాతర మహోత్సవాల సందర్భంగా ఏర్పాట్లపై ఏలూరు రెవెన్యూ డివిజనల్ అధికారి పెంచల కిషోర్ అధ్యక్షతన గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ ఆలయం వద్ద దాతల సహకారంతో ఈ ఏడు అతిపెద్ద అనివేటి మండపం తయారైందన్నారు. భక్తులకు ఎండతాకిడి లేకుండా నీడ సౌకర్యం చేకూరిందన్నారు. ఉత్సవాల సందర్భంగా దేవాదాయ ధర్మాదాయ శాఖకు ఇతర శాఖలు సహకరించి ఉత్సవాలు విజయవంతం చేయాలని కోరారు. ముఖ్యంగా అటవీశాఖ అధికారుల సహకారం నూటికి నూరు శాతం అవసరం అన్నారు. ఆర్‌డిఒ శాఖల తరపున చేసే ఆచరణ ప్రణాళికను సమీక్షించి, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ కందుల వేణుగోపాల్‌రావు, రాష్ట్ర వడ్డీలు కార్పొరేషన్ ఛైర్మన్ సైదు గాయత్రి సంతోషి, ఎంపిపి వెంకట కృష్ణమోహన్, జెడ్‌పిటిసి సభ్యులు కురేళ్ల బేబి, అటవీశాఖ రేంజర్ శ్రీనివాస్, తహశీల్దార్ మురళీకృష్ణ, ఎంపిడిఒ రామలింగేశ్వరరావు, తామరకొల్లు సర్పంచి బత్రాజు శివాజీ, పెంచికలమర్రు సర్పంచి జయమంగళ కాసులు, దేవస్థాన పాలకమండలి సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కొల్లేరు చిత్తడి నేలలను కాపాడాలి

ప్రజాశక్తి - మండవల్లి




ర్యాలీ చేస్తున్న సర్పంచి శేషగిరి, ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక సభ్యులు

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన కొల్లేరును చిత్తడి నేలలను కాపాడుకోవాల్సిన అవసరం ప్రతిఒక్కరిపై ఉందని అయ్యవారి రుద్రవరం సర్పంచి బోనం శేషగిరి అన్నారు. చిత్తడి నేల దినోత్సవాన్ని పురస్కరించని గ్రామంలో గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన కొల్లేరు మహా మంచినీటి సరస్సు చిత్తడి నేలలకు ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుందన్నారు. ఇటువంటి నేలలను కాపాడుకుంటేనే మానవాళి మనుగడ సాధ్యమవుతుందన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక సభ్యులు ఎల్ఎస్.భాస్కరరావు మాట్లాడుతూ అంతరించిపోతున్న కొల్లేరును రక్షించి అభివృద్ధి చేసి కొల్లేరు తీర ప్రాంత ప్రజల జీవన విధానాన్ని మెరుగుపరిచేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి నాగరాజు, ఇండియన్ బ్యాంక్ మేనేజర్ బొంతు దుర్గారావు పాల్గొన్నారు.

వికలాంగులకు నిత్యావసర సరుకులు అందజేత

ప్రజాశక్తి - భీమడోలు

గుండుగొలను గ్రామానికి చెందిన విఘ్నేశ్వర వికలాంగుల సేవా సమితి దాతల సహకారంతో ప్రతినెల పేదలైన 50 మంది స్థానిక వికలాంగులకు బియ్యం, నిత్యావసర వస్తువులు, పండ్లు, పౌష్టికాహారం అందించడం అభినందనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. సేవా సమితి అధ్యక్షులు గేదెల శ్రీనివాసరావ ఆధ్వర్యంలో సేవా సమితి కార్యాలయంలో గురువారం గ్రామానికి చెందిన దాత దాట్ల అర్జునరాజు సహకారంతో వికలాంగులకు బియ్యం, ఇతర వస్తువులు అందించారు. గుండుగొలనుకు చెందిన మంతెన మహంకాళి రాజు, సత్యవతి దంపతుల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు దాట్ల పుల్లంరాజు ద్వారా రూ.లక్ష ఆర్థిక సహాయాన్ని అందించారన్నారు. ఏలూరుకు చెందిన ప్రముఖ వైద్యులు స్వరూప్ ప్రతి నెల సేవా సమితి చేపట్టే కార్యక్రమాలకు రూ.రెండు వేలు ఆర్థిక సాయం అందించడంతో పాటు సేవా సమితి సిఫార్సు మేరకు వికలాంగులకు తగురీతిన వైద్య సహకారం అందిస్తున్నారని తెలిపారు.



వికలాంగులకు నిత్యావసర సరుకులు అందిస్తున్న దాతలు

విద్యార్థులకు నేత్ర పరీక్షలు

ప్రజాశక్తి - ఏలూరు

రెడ్‌క్రాస్ సొసైటీ, ఎల్‌వి.ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ సంయుక్త ఆధ్వర్యంలో ఏలూరులోని స్థానిక ఎఎస్ఆర్ స్టేడియం సమీపంలో ఉన్న సిఎస్ఐ బాలికల వసతి గృహంలో విద్యార్థులకు ఉచిత నేత్ర పరీక్షలు నిర్వహించామని బివి.కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ సంరక్షణ వసతి గృహాల్లోని పిల్లలకు ఉచిత నేత్ర పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి కళ్లజోళ్లు ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా రెండు వసతి గృహాల్లో నిర్వహించిన నేత్ర పరీక్షల్లో 44 మంది విద్యార్థులను పరీక్షించగా, 15 మంది పిల్లలకు కళ్లజోళ్లు అవసరమయ్యాయని, వాటిని ఉచితంగా అందిస్తామని కృష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ కో-ఆర్డినేటర్ వి.నాగరాజు, కె.శ్రీనివాస్, ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ ప్రతినిధి రాణి రిబ్కా పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి - ఆగిరిపల్లి

మండల పరిధిలోని పోతవరప్పాడు ఎన్ఆర్ఐ కళాశాలలో మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలుపై ఆగిరిపల్లి ఎస్ఐ ఎన్.చంటిబాబు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగానికి అలవాటు పడి యువత తమ భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని సూచించారు.

లెప్రసీపై ఇంటింటా సర్వే

ప్రజాశక్తి - గణపవరం

గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురువారం లెప్రసీ వ్యాధిపై ఇంటింటా సర్వే నిర్వహిస్తున్నట్లు ఆరోగ్య కేంద్రం డాక్టర్లు పి.సంతోషనాయుడు, పి.కిరణ్మయి లక్ష్మి చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శరీరంపై రాగి రంగు మచ్చలు ఉంటే వెంటనే ఆరోగ్య కార్యకర్తలకు చెప్పాలన్నారు. కుష్టు వ్యాధి పక్షోత్సవాల సందర్భంగా ఈ నెల 13 సర్వే వరకు జరుగుతుందని చెప్పారు. పుట్టిన బిడ్డ ఐదేళ్ల లోపు పిల్లలకు దగ్గు, రొంప ఇతర వ్యాధులు ఉంటే ఆసుపత్రికి తీసుకువచ్చి చికిత్స అందించాలన్నారు. ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఒ జి.విల్సన్‌బాబు, ఎఎన్ఎంలు పాల్గొన్నారు. కాశిపాడులో పిప్పర ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక ప్రాథమిక పాఠశాల విద్యార్థులందరికీ ఐరన్ మాత్రలు అందించారు.

4న మహిళా మార్ట్ ప్రారంభం

ప్రజాశక్తి - చింతలపూడి

పట్టణంలో మండల మహిళా సమైఖ్య కార్యాలయం వద్ద మహిళా చేయూ త మార్ట్ ఈ నెల నాలుగో తేదీన ప్రారం భించనున్నట్లు చింతలపూడి ఎపిఎం జ్యోతి తెలిపారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ప్రస న్నవెం కటేష్, ఎంఎల్ఎ ఎలిజా, జెడ్‌పి సిఇ ఒ రవికుమార్ హాజరవుతారని తెలిపారు.

వరి పంట పరిశీలన

ప్రజాశక్తి - చింతలపూడి

వరి పంటలో కాండం తొలిచే పురుగు ఎక్కువగా ఆశించిందని ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ కె.ఫణికుమార్, మండల వ్యవసాయాధికారి కె.మీనాకు మారి అన్నారు. మండలంలోని రాఘవపు రంతో పాటు పలు గ్రామాల్లోని వరి పంట ను గురువారం పరిశీలించారు. ఈ సంద ర్భంగా రైతులకు వారు పలు సూచనలు, సలహాలు చేశారు.